
# నాగలక్ష్మి

మూలం - జి. తిలకవతి
తెలుగు - ఆర్. శాంతా సుందరి




"ఇంటి దగ్గరున్న బస్ స్టాప్‌లో బస్సెక్కమని నీకెన్నిసార్లు చెప్పానే! అంత దూరం నడిచెళ్ళి బస్సెక్కుతావు. ఎన్నిసార్లు చెప్పినా నీ కర్థం కాదేం? ఎంత టైమ్ వేస్టు? పైగా ఇంట్లోంచి అరగంట ముందుగా బైలుదేరతావు. నీకు టిఫిన్ చేసి పెట్టటానికి నాకు వీలుగా లేదు! నీ మొండితనంతో నా ప్రాణాలు తీస్తున్నావు కదే! అంతా మీ బాబు పోలిక!" కంసలై చద్దన్నం టిఫిన్ బాక్స్‌లో సర్దుతూ అంది. బాక్సు మూసి నాగు చేతికిచ్చింది.

"ఊరికే సాకులు చెప్పకమ్మా! నేను ఆలస్యంగా ఇంటినించి వెళ్తే మహా టిఫిన్లు చేసి

పెట్టేట్టు మాట్లాడుతున్నావే! ఏం, దోసెలూ, ఇడ్లీలూ, గారెలూ కట్టిస్తావా?" నాగలక్ష్మి టిఫిన్ బాక్సు తెరిచి చూసింది.

"ఇవాళ కూడా ఈ చద్ది కూడేనా? మునుపు కనీసం కొట్టుకెళ్ళి మసాలా వడలు తెచ్చి పెట్టేదానివి, నంజుకోవటానికి. ఇప్పుడది కూడా మానేశావు! పైగా నన్నంటావు! నువ్వు నాకు ఊరికే ఇవ్వటం లేదే, రోజూ అప్పనంగా ఎనిమిది రూపాయలు తెచ్చి నీ చేతిలో పెడుతున్నానా లేదా? ఒళ్ళు హూనమయేట్టు రోజంతా ఆ గోడౌన్‌లో పని చేస్తున్నాగా? గాలీ వెలుతురూ లేని ఆ చీకటి కొట్లో రోజంతా ఒంగి ఆ కరెంటు మిషను మీద బట్టలు కుడతాను. చూడు నేనెంత బక్కచిక్కిపోయానో! నా మొహం చూడు ఎలా పీక్కుపోయిందో! ఒళ్ళంతా చెమటతో తడిసిపోయి, నన్ను చూస్తే నాకే అసహ్యం వేస్తూంటుంది. నడుం కింది వరకూ ఒత్తుగా ఉండిన జుట్టు ఇప్పుడు చూడు, బుజాల కిందివరకూ వచ్చి ఆగిపోయింది! నా కష్టం నీకెలా అర్థమవుతుంది? 'నా కూతురు టైలరు పని చేస్తుంది. పెద్ద ఎక్స్‌పోర్ట్ కంపెనీలో పనిచేస్తుంది' అని ఇరుగు పొరుగు వాళ్ళకి గొప్పలు చెప్పుకుంటూ ఉంటావు కానీ అక్కడ నా పరిస్థితి ఎంత ఘోరంగా ఉంటుందో తెలుసా? ఆ మాస్టర్ మమ్మల్ని పెట్టే తిప్పలు చెప్పలేను! వాడి మాటలూ... సూపర్‌వైజర్ మేడమ్ టెక్కులూ... అక్కడ నే పడే బాధలు గురించి నువ్వు పట్టించుకోవు కదా? నా కోసం రెండు మసాలా వడలు కొనటం కూడా నీకు కష్టంగానే ఉంటుంది!"

## సింగిల్ పేజీ కథలకు ఆహ్వానం

**'ప్రియదత్త'** సకుటుంబ సచిత్ర వార పత్రికలో సింగిల్ పేజీ కథలు ప్రచురణార్థం రచయిత(త్రు)లకు ఆహ్వానం పలుకుతున్నాం. సింగిల్ పేజీ కథలు పంపేవారు ఈ క్రింది సూచనలు గమనింప కోరతాము.

★ కథ అర ఠావు సైజులో 3 పేజీలు మించరాదు.

★ పేజీకి ఒక వైపు మాత్రమే రాయాలి.

★ కథ తమ స్వీయ రచన అని, అముద్రితమని, హామీ పత్రాన్ని విధిగా జతపరచాలి.

★ కథ చివరిభాగంలో, చిరునామాను వ్రాయాలి.

★ కథలను త్రిప్పి పంపగోరువారు తగినన్ని స్టాంపులంటించిన స్వంత చిరునామా గల కవరును జతపరచాలి. - ఎడిటర్

కంసలై తన కొంగుముడి విప్పి, చిల్లర తీసింది.

"సర్లే... ఇంక చాలు! ఊరికే నోరుంది కదా అని వాగబాక! అలా ఎడంపైపుకి వెళ్తే నాయర్ కొట్టుంది. పోయేటప్పుడు రెండు వడలు కొనుక్కు పో!"

"బస్సుకి కూడా చిల్లరియ్యి. ఆ కండక్టరు చిల్లరకోసం నా ప్రాణాలు తీస్తాడు!"

నాగు దగ్గర పాత పర్సొకటుంది. అది అరచేతిలో ఇమిడిపోయేటంత చిన్నది. గుండ్రంగా, చెమట మరకలతో, వెలిసిపోయి ఉన్న ఆ పర్సులో నాగు చిల్లర పడేసుకుంది.

బైటికెళ్ళే ద్వారం పక్కన గోడకి ఒక చిన్న అద్దం వేలాడుతోంది. దాని ముందు ఒక్క క్షణం ఆగి నాగు తన మొహం చూసుకుంది. "ఖుష్బూ 'సెట్' బావుంది" అనుకుంది. ప్లాస్టిక్ పూసలతో చేసిన చెవి కమ్మలు ముట్టుకుని చూసింది. ఆరుముగంతో తనకి పరిచయమైన కొత్తలో అతను తనకి ఈ సెట్ కొనిచ్చాడు. చెవికమ్మలు కాక, ఆ సెట్‌లో, ఇంకా తలకి పెట్టుకునే క్లిప్పు, మెళ్ళోకి దండ, గాజులు కూడా ఉండేవి. అన్నీ ప్లాస్టిక్ పూసలతో చేసినవే. ఇప్పుడవన్నీ పోయి, కమ్మలు మాత్రం మిగిలాయి. మొదటిసారి ఆ సెట్టంతా పెట్టుకుని పనిలోకెళ్ళినప్పుడు నిజంగానే ఖుష్బూ అంత అందంగా ఉన్నానని తనకి అనిపించింది! ఆరుముగం కూడా ఆ మాటే అన్నాడు. కానీ సినీతార ఖుష్బూ తనలాగ నల్లగా ఉండదే! అయినా రంగుదేముంది? నల్లగా ఉన్నా తనుకూడా అందంగానే ఉంటుంది! ఒక రెండు మూడేళ్ళుగా ఈ ఉద్యోగం వల్ల తను పాడైపోయింది కానీ, అందగత్తే! మంచి యవ్వనంలో కూడా తను చిక్కి శల్యమై, మెరుపూ తళుకూ పోయి ఇలా తయారయింది! కానీ ఆరుముగం మాత్రం కొత్త సినిమా చూసి వస్తే చాలు, ఆ సినిమాలో హీరోయిన్ తనలాగే వుందని అంటాడు! కానీ అదెలా సాధ్యం? నాగు మళ్ళీ అద్దం చూసుకుంది. నుదుటి మీద జుట్టంతా ఊడిపోయి, బట్టతలైపోయింది. బుగ్గలూ, చేతులూ నల్లబడి, రోమాలతో నిండి ఉన్నాయి. మెల్లకన్ను, ముందుకి పొడుచుకు వచ్చిన పళ్ళూ, ఈ రూపాన్ని ఆరుముగం ఆ సినిమా హీరోయిన్లతో పోలుస్తాడేమిటి?


**ప్రియదత్త**
సకుటుంబ సచిత్ర వారపత్రిక
విడి ప్రతి వెల : 8 రూపాయలు

**చందా వివరాలు**
సంవత్సర చందా (పోస్టు ద్వారా) రూ. 400/-
అర్థ సంవత్సర చందా (పోస్టు ద్వారా) రూ. 200/-
మూడు నెలల చందా (పోస్టు ద్వారా) రూ. 100/-

**ఆటవిడుపు**
పిల్లల సచిత్ర మాసపత్రిక
విడి ప్రతి వెల : 8 రూపాయలు

**చందా వివరాలు**
సంవత్సర చందా (పోస్టు ద్వారా) రూ. 80/-
అర్థ సంవత్సర చందా (పోస్టు ద్వారా) రూ. 40/-

సంవత్సర చందాగా రూ. 450/- చెల్లించిన పాఠకులకి ప్రియదత్త సకుటుంబ సచిత్ర వారపత్రికతోపాటు పిల్లల సచిత్ర మాసపత్రిక 'ఆటవిడుపు'ని కూడా ఏడాదిపాటు పోస్టు ద్వారా మీ ఇంటికి పంపటం జరుగుతుంది. ఈ సదవకాశాన్ని పాఠకులు సద్వినియోగం చేసుకోవలసినదిగా మనవి చేస్తున్నాము.

మీ చందా మొత్తాన్ని మనియార్డర్ లేదా డిమాండు డ్రాఫ్టు ద్వారా 'ఆంధ్ర ప్రచురణ ప్రైవేట్ లిమిటెడ్' పేర 103/1, లజ్ చర్చి రోడ్, మైలాపూర్, చెన్నయ్-600 004 చిరునామాకి పంపగోరుతున్నాము.

పంపినవారి పేరు, పూర్తి చిరునామా పిన్‌కోడ్‌తో సహా రాయవలసిందిగా మనవి చేస్తున్నాము.
చెన్నయ్‌లో ఉన్నవారు చెక్కు ద్వారా చందా మొత్తాన్ని పంపవచ్చు.

నిజంగా అతనికి నేనంటే అంతిష్టమా! నాగూ తనలో తాను మాట్లాడుకుంటూ దువ్వెనని అద్దం వెనకాల పెట్టింది. అది ఆమె ప్రత్యేకంగా వాడే దువ్వెన. అంటే ఇంట్లో అందరికీ ఆమె మీద ప్రేమ, గౌరవం ఉన్నాయనుకునేరు! కాదు, అసలు కారణం ఆమెకి చుండ్రు ఉంది. ఎప్పుడూ దుమ్మూ, ధూళీ, చెమట, వేడితో నిండిన చీకటి కొట్లో పని చెయ్యటం వల్ల ఆమెకి లభించిన పురస్కారం అది!

ఆరుముగం గురించే ఆలోచిస్తూ నాగు ఇంట్లోంచి బైటపడింది. అతను కూడా ఈ పాటికి బస్టాపు దగ్గర తన కోసం ఎదురు చూస్తూ ఉంటాడు. అందుకేగా తను ఇంటి దగ్గర బస్సెక్కకుండా ఇంత దూరం వచ్చేది!

"మా అమ్మ కోప్పడుతోంది! నేనింక ఇంత దూరం నీకోసం రాను. మా ఇంటి దగ్గరే బస్సెక్కుతాను. నువ్వు అదే బస్సులో ఇక్కడ ఎక్కు!" అని ఆమె ఆరుముగంతో చాలాసార్లు చెప్పింది.

ప్రతిసారి అతనిచ్చే జవాబు ఒకటే, "బస్సెక్కటానికి మటుకే నువ్వింత దూరం నడిచి రావటం లేదే, ఏదో నాలుగు కబుర్లు చెప్పుకుని, నాయర్ దుకాణంలో కాస్త తిని, తాగి పనికి వెళ్తాం. లేకపోతే కంపెనీలో పని చెయ్యగలమా? పొద్దున్ననగా పరగడుపున బైలుదేరుతాం. పది గంటలకి వాళ్ళు పోసే నీళ్ళ కాఫీ ఏ మూలకి సరిపోతుంది? రోజంతా ఖాళీ కడుపుతో పని చెయ్యగలుగుతామా? నువ్వే చెప్పు!" అంటాడు.

అతను చెప్పేది నిజమే. లేకపోతే పొద్దునెప్పుడో ఉప్పురాయి వేసి తాగిన గంజీ, మధ్యాహ్నం తినే నాలుగు ముద్దలు చద్దన్నమూ సరిపోతాయా? కానీ ఆరుముగం తనకోసం చాలా ఖర్చు పెడతాడు. అప్పుడప్పుడూ తను కూడా ఓవర్‌టైమ్ చేసి, గంటకి రూపాయి చొప్పున అదనంగా సంపాదించి అతనికి తినటానికేమైనా కొనిస్తూ ఉంటుంది. ఒక పరాయి మొగాడు కొనిస్తుంటే రోజూ అలా తినటం ఏం బావుంటుంది? అతనేమైనా నాకు తాళికట్టిన మొగుడా? కట్టుకున్న పెళ్ళానికి ఒక్క పూట తిండి పెట్టటానికే ఏడ్చే మొగుళ్ళున్న రోజులివి!

"తాళి" గురించి ఆలోచించటంతో నాగూకి ఆరుముగం మాటలు గుర్తుకొచ్చాయి. ఎప్పుడైనా తను అతనితో పోట్లాట పెట్టుకుంటే, "ఏమిటిది? ఏదో నా చేత తాళి కట్టించుకున్న దానిలా నాతో పోట్లాడతావేం? ఇవన్నీ పెళ్ళయాక పెట్టుకో! పెళ్లయేవరకూ మనం ప్రేమగా ఉండాలి. సినిమాల్లో చూడటంలా? ప్రేమించుకునేవాళ్ళు ఒకరితో ఒకరు ఎలా ప్రవర్తిస్తారు?" అంటాడు.

ఎదురుగా ఆరుముగం ఉన్నట్టే ఊహించుకుని నాగు, "నువ్వు కంపెనీలో చేసే పని ఏమిటి? ప్యాకింగే కదా? నువ్వు ఉండవలసింది గోడౌనులో కదా? మరి నువ్వు మాటిమాటికీ మేం కూర్చునే చోటికెందుకొస్తావు? ఎప్పుడు చూసినా ఆడవాళ్ళ మధ్యకే వస్తావు. అడిగితే, "కుట్టిన బట్టలు తీసుకెళ్ళటానికి వచ్చాను", అంటావు. సరే! కానీ బట్టలు తీసుకుని వెంటనే వెళ్ళిపోకుండా పళ్ళికిలిస్తూ ఆ చెత్త కబుర్లెందుకు? ఎందుకలా చేస్తావని అడిగితే, "నేనేం మాట్లాడటం లేదే, ఎవరైనా నాతో మాట్లాడితే జవాబు చెప్పక్కర్లేదా? ఆడదానిలా తలొంచుకు పొమ్మంటావా? మొగాణ్ణి కానా?" అంటాడు. "నీకు చాలా పొగరు చాలా అందగాణ్ణనుకుంటావు. కాలరున్న బనీన్లు వేసుకుని స్టైలుగా ఉన్నానని అనుకుంటావు. మొన్నోరోజు కొత్తరకం క్రాపింగ్ చేసుకొచ్చినట్టున్నావు, నా స్నేహితురాలు "అబ్బో! బలే సూపర్ హీరోనే పట్టావే!" అని హాస్యమాడింది. దాని మాటలు నీ చెవులదాకా వస్తే ఇంకేమైనా ఉందా? కొంప మునిగిపోదూ? మగవాడి మనసు ఏ క్షణాన్న ఎలా మారుతుందో ఎవరు చెప్పగలరు? ఎలాగూ ఈ పనిలో చేరి నేను చూడటానికి ఘోరంగా తయారయాను. నా భయం నాది! ఏమైనా అంటే ఎప్పుడూ అన్నిటికీ పోట్లాడతావు. బజారు మనిషిలా నాలుగు రోడ్ల మధ్య నిలబడి అరవటం లేదుకదా? తొందరగా పెళ్ళి చేసుకుందాం అంటే, నీ చెల్లెళ్ళ పెళ్ళి అయేదాకా ఆగాలంటావు. పైగా నీ కొంపలోకి అడుగుపెట్టానంటే కూర్చోటానికీ, నించోటానికీ కూడా చోటుండదు. నీ చెల్లెళ్ళ పెళ్ళయిపోయే నాటికి నీ తమ్ముడు కూడా నిలదొక్కుకుని నాలుగు డబ్బులు సంపాదించటం మొదలుపెడతాడని నా ఆశ. అందుకే నేను కూడా పెళ్ళికి నిన్ను తొందర చెయ్యటం లేదు. కానీ ఈ లోపల నువ్వు అడ్డమైన అమ్మాయిలతో పళ్ళికిలిస్తూ మాట్లాడటం చూస్తూ సహించి ఊరుకోవటం నా వల్లకాదు. మా అమ్మ అలా ఊరుకోవటం వల్లే మా నాన్న పరాయి దాన్ని లేవదీసుకుపోయాడు. లేకపోతే నేనిలా కష్టపడి పని చెయ్యాల్సిన కర్మ పట్టేది కాదు. మగాళ్ళని కంట్రోల్లో ఉంచుకోవాలి. ఇవన్నీ నీకర్థం కావులే!"

## సల్మాన్ ఆత్మహత్యా ప్రయత్నం!


**బాలీవుడ్** హీరో సల్మాన్‌ఖాన్ ఆత్మహత్యా ప్రయత్నం చేసుకున్నట్లు బాలీవుడ్‌లో పుకార్లు గుప్పుమన్నాయి. కారణం తెలియదు కానీ, అతను ఆత్మహత్యా ప్రయత్నం చేసుకోవడంతో చెన్నైలోని ఓ ప్రముఖ



ఆసుపత్రిలో చేర్పించినట్లు కూడా కొన్ని పత్రికలు ప్రచురించాయి. ఈ విషయం గురించి సల్మాన్‌ని కదిపితే "పుకార్లలో నేను ఆత్మహత్యా ప్రయత్నం చేసుకున్నానని చెప్పిన టయానికి కరీనాతో లంచ్ చేస్తున్నాను. దీన్నిబట్టి ఆ వార్త ఎంత నిజమైనదో మీరే గమనించండి" అంటూ పెద్దగా నవ్వేశాడు.

చెవులు చిల్లులు పడేట్టు హారన్ మోగిస్తూ ఒక స్కూటర్ ఆమెని దాదాపు రాసుకుంటూ వేగంగా వెళ్ళింది. నాగు ఉలిక్కిపడి చుట్టూ చూసింది. దూరంగా బస్టాపు కనిపించింది. పక్కనే నాయర్ టీ కొట్టుకేసి చూసింది. ఆరుముగం ఎక్కడా కనబడలేదు. ఇంకా రాలేదేం చెప్మా? ఒకవేళ నాకోసం ఎదురుచూసి వెళ్ళిపోయివుంటాడా? నామీద కోపం వచ్చినట్టుంది! అయినా నిన్న నేను కొంచెం హద్దుమీరి మాట్లాడాను! మాట్లాడకేం చెయ్యను? మధ్యాన్నం లంచికి దొరికేది అరగంట. అతని కోసం చూస్తూ నేను ఆకలితో వేచివున్నానన్న సంగతి గమనించకుండా ధనక్కతో ఏవో కబుర్లాడుతూ ఉండిపోయాడు. ఇక గంట కొడతారన్న టైమ్‌కి పరిగెత్తుకొచ్చాడు. అప్పుడు గబగబా నాలుగు ముద్దలు మింగి హడావిడిగా కుట్టుమిషన్ దగ్గరికి పరిగెత్తాల్సి వచ్చింది. మీరే చెప్పండి, ఇలా ప్రవర్తిస్తే ఎవరికైనా కోపం వస్తుందా, రాదా? నాకూ ధనక్క అంటే ఇష్టమే. ఆమె నాలాక్కాదు. పదో క్లాసు పాసయింది. చక్కగా మాట్లాడుతుంది. ఏమేమో అంటూ ఉంటుంది. ఏదో శ్రామికుల సంఘం అదీ ఇదీ అంటుంది. పని చేసే చోట గాలీ వెలుతురు బాగా ఉండాలని అంటుంది, కొత్త మేనేజర్ గంటకింత అని నిశ్చయించిన రేటు తప్పని అంటుంది. పనిలోకి టెంపరరీ వర్కర్‌గా తీసుకోవటం మానేసి పర్మనెంట్ చెయ్యాలంటుంది.

## ప్రభువు జననం



అంబరాన అద్భుత నక్షత్ర దర్శనం...
అబ్బురపడి తిలకించె భక్తజన
బృందం..!
ముద్దులొలికే అపురూప బాలుని
జననం...
దంపతుల ఆనందక్షణాలు
అనిర్వచనీయం...!!
ఏసుక్రీస్తు జన్మించెనని అంతర్వాణి
పలికె..
ఆ... సువార్తను యదార్థమని పెద్దలు
నిర్ధారించె...!
బాల ఏసును జనులు ఘనముగా
కీర్తించె...
దివ్యతేజోమయుడై ఈ భువిలో
అవతరించె..!!
మానవ జీవన ప్రస్థాన గమనాన్ని
విశ్లేషించి..
నైతిక విలువలకై తన జీవితాన్ని
అంకిత మొనరించె...!
జనన మరణాల మర్మాన్ని పవిత్ర
గ్రంథంలో నిరూపించె...
మానవుల మనుగడకై ధర్మ
ప్రచారాన్ని ప్రారంభించె..!!
శీతాకాల సుందర నిలయం ఈ
డిశంబర్ మాసం..
క్రిష్టమస్ వేడుకలు మనకెంతో
చిరస్మరణీయం...!
సర్వమత సామరస్యానికి నిదర్శనం
ఈ తరుణం..
ప్రభువు దివ్య సందేశం మానవాళికి
ముక్తిదాయకం...!!

*- తంగెళ్ల పాండురంగశర్మ*

ఓవర్‌టైమ్ రేటు పెంచాలని వాదిస్తుంది. ఇలా చాలా విషయాలు చెపుతూ ఉంటుంది. ఆమె చెప్పే మాటలన్నీ సజావుగానే ఉంటాయి. చదువుకోవటం వల్లనే ఆమెకీ ఆలోచనలన్నీ వస్తాయి. మాకిలాంటి విషయాలేవీ బొత్తిగా తెలీవు. కానీ పాపం ధనక్కని చూస్తే ఒకందుకు నాకు చాలా జాలేస్తుంది. ఇలాంటి మనిషిని ఆమె మొగుడెందుకు వదిలేశాడో అర్థం కాదు! పాపం ఒక కూతురు కూడా ఉంది ధనక్కకి.

అందుకే అంటాను, మొగాళ్ళ మీద ఎప్పుడూ ఒక కన్నేసి ఉంచాలని! లేకపోతే ఇలాగే జరుగుతుంది. ఒకవేళ ఆరుముగం అలా చేస్తే నేను తలెత్తుకు తిరగ్గలనా? అతనితో నాయర్ టీకొట్టు దగ్గర రోజూ టీ తాగుతాను. పనిచేసే కంపెనీలో కూడా మేమిద్దరమూ, సందు దొరికితే చాలు, కబుర్లు చెప్పుకుంటాం. ఎంతో మంది మమ్మల్ని జంటగా చూసి ఉంటారు కదా? పోయిన వారం ఇద్దరం కలిసి సినిమాకెళితే అక్కడ మా వెనక వీధిలో ఉండే ఒకతను కనిపించి మమ్మల్నే చూడసాగాడు. అప్పుడు మనసులో అనుకున్నాను. "నువ్వు నా గురించి ఏమైనా అనుకో! ఈ అబ్బాయి చెల్లెళ్ళ పెళ్ళి అవనీ, అప్పుడు నలుగుర్నీ పిలిచి ఇతని చేత తాళి కట్టించుకోకపోతే అప్పుడడుగు! ఈ నాగలక్ష్మి ఎవరితో పడితే వాళ్ళతో తిరిగే పోరంబోకు మనిషి గాదు!" కానీ రేపు ఈ ఆరుముగం ఇంకో అమ్మాయితో వెళ్ళిపోతే ఒక నా గతి అధోగతే! అందుకే అతనిపైన కన్నువేసే ఉంచుతానెప్పుడూ.

❋ ❋ ❋

నాగు బస్టాప్ చేరుకుంది. నేను పొద్దున్నే ఏమీ తినకుండా వస్తానన్న ఆలోచనైనా లేకుండా ఆరుముగం వెళ్ళిపోయాడే! చివరి ప్రయత్నంగా ఆమె నాయర్ టీకొట్టు కేసి నడిచింది. బైటెక్కడా అతను కనిపించలేదు. లోపల తనకోసం వేచి ఉన్నాడేమోనని తొంగి చూసింది. అతను ఒక బెంచి మీద కూర్చుని కనిపించాడు. అతని ఎదురుగా బల్లమీద కాలిన బీడీ పీకలు పడున్నాయి. నాగుకి కోపమూ, నవ్వూ వచ్చాయి.

"ఇక్కడ కూర్చున్నావేమిటి? నువ్వెళ్ళిపోయావనుకున్నానే! నేను కూడా వెళ్దామనుకుని మళ్ళీ ఇక్కడున్నావేమోనని వచ్చాను!"

ఒక్కసారి తలెత్తి ఆమెని చూసి అతను మాట్లాడకుండా తలదించుకున్నాడు. ఇంకో బీడీ తీసి వెలిగించాడు.

"ఏమిటిది? నేనేమో పిచ్చిపట్టినట్టు బడబడ వాగుతున్నాను, నువ్వు బెల్లంకొట్టిన రాయిలా మాట్లాడవేం? జబ్బు చేసిన కోడిలాగ మాటిమాటికీ తల వేళ్ళాడేస్తావేం? పైగా పొగ తాగాలంటే సిగరెట్టు తాగాలిగానీ, ఈ చెత్త బీడీలేమిటి?" నాగు వేళాకోళం చేసే ధోరణిలో మాట్లాడింది.

"నేనేం చేస్తే నీకేం? నన్నొంటరిగా ఉండనీ..." అతను దురుసుగా అన్నాడు. మళ్ళీ తనే దెప్పి పొడుస్తూ, "నిన్న చీటీ డబ్బులు తీసేసుకున్నాను. నీకు కొత్త చీర కొందాం అనుకున్నాను. బజారునిండా కొత్త డిజైన్ చీరలెన్నొచ్చాయో తెలుసా? పండగ కూడా దగ్గర పడిందిగా!

అందుకే నిన్ను తీసుకెళ్ళి కొత్త చీర కొనిద్దామనుకున్నాను. ఏదో ధనక్కతో రెణ్ణి మిషాలు మాట్లాడానని నానా గొడవా చేశావు. ధనక్క మనందరికీ అక్కలాంటిదేగా? ఐనా నీకేదో అనుమానం, మా ఇద్దరి మధ్యా ఏదో ఉందనుకుంటావు!"

"ఏమిటీ? మన అందరికీ అక్కా?... కాదు, 'నా అక్క' అను. ఆమె నీకు మాత్రమే అక్క, నాకు కాదు!" కింది పెదవిని పంటితో నొక్కిపెట్టి నాగు అల్లరిగా అంది. "సర్లే, అదంతా మర్చిపో! నా డబ్బుల్తో నీకేదైనా తినటానికి కొనిస్తాను, తింటావా?" నాగు అడిగింది.

"ఒద్దులే! ఆలస్యమవుతుంది. వాళ్ళు రిజిస్టర్ తీసుకెళ్ళిపోతే మనం సంతకాలు పెట్టలేం. హాజరు పడదు. సాయంత్రం ఇక్కడ కొచ్చి ఏమైనా తిని ఆ తర్వాత చీర కొంటాని కెళ్దాం, సరేనా?"

ఇద్దరూ లేచి బస్టాపుకేసి నడిచారు. కొత్త మేనేజరొచ్చాక కట్టుదిట్టం ఎక్కువయింది. చాలాసేపు కుట్టు మిషన్ ముందు కూర్చున్న అమ్మాయిలు, కాస్త చేతులూ కాళ్ళూ సడలించుకోవటానికి లేచి ఇటూ అటూ తిరగాలనుకుంటారు. అలసట తీర్చుకోవాలనుకుంటారు. ఓ పది నిమిషాలు మిషను ముందునించి లేవాలంటే సూపర్‌వైజరుకి ఏదో ఒక సాకు చెప్పాల్సి వస్తుంది. పాత మేనేజరు ఇలాంటి చిన్న విషయాలు పట్టించుకునేవాడు కాదు. కానీ కొత్తగా వచ్చిన మనిషి అలాకాదు. ఒక్క నిమిషం పాటు పని ఆపితే మిన్ను విరిగి మీద పడ్డంత గొడవ చేస్తాడు. పైగా సూపర్‌వైజర్‌తో మాత్రం చెబితే చాలదుట, మాస్టర్‌కి కూడా చెప్పాలని కొత్త రూలు పెట్టాడు. కానీ ఆడవాళ్ళు తమ అవసరాలని మాస్టరుతో చెప్పటానికి సిగ్గుపడతారు.

ఆవేళ కూడా దీనిమీదే పెద్ద రగడ జరిగింది. ఆండాళ్ళమ్మా, సెల్లమ్మా బైటికెళ్ళటానికి అనుమతించమని మాస్టర్ని అడిగారు. అంతే ఇంకేముంది? మాస్టర్ నోటంట మురుగు కాలవ కంపు కొట్టే మాటల ప్రవాహం బైలుదేరింది! ఆ మాటలు విని అక్కడ పనిచేస్తున్న ఆడవాళ్ళు బ్రాన్పడిపోయారు. నాగు కూడా

అటుకేసి చూస్తూ మిషను మీంచి దృష్టి మరల్చింది. మిషను సూది ఆమె వేలిలో కసుక్కున దిగింది. మాస్టర్ ఆ సమయంలో ఏదో బట్ట కత్తిరిస్తున్నాడు. ఇద్దరమ్మాయిలు బట్టని కదలకుండా పట్టుకుని అతని పక్కనే నిల్చున్నారు. ఆ మాటలు వినలేక వాళ్ళు సిగ్గుతో చచ్చిపోయారు! ఆరుముగం కూడా అప్పుడక్కడే ఉన్నాడు. కుట్టి తయారైన బట్టల్ని బాక్సుల్లో సర్దుతున్నాడు. అతను కూడా చటుక్కున తలెత్తి మాస్టర్‌కేసి చూశాడు.

నాగుకి చెప్పలేనంత రోషం వచ్చింది. రక్తం ఉడికిపోయింది. ఒళ్ళు వేడెక్కింది. మిగతా అందరికీ అలాగే అనిపించి ఉంటుంది. అందరి కళ్ళూ ధనక్క మీదే! 'నువ్వే ఏదైనా చెయ్యక్కా!' అన్నట్టుగా ఉన్నాయి వాళ్ళ చూపులు. మాస్టర్ వాక్ప్రవాహానికి అడ్డు పడుతూ ధనక్క గొంతు ఖంగున మోగింది. అది విని మొదట మాస్టర్ తగ్గాడు కానీ వెంటనే ఇంకా గట్టిగా అరవసాగాడు.

ఐదు నిమిషాల్లో రెండు పక్షాలు తయారయాయి - ధనక్క, నాగు, మిగతా ఆడవాళ్ళు, ఆరుముగం ఒక పక్కా, మాస్టర్ మేనేజర్ ఒక పక్కా.

"ఏమిటే! మహారెచ్చిపోతున్నావు? శ్రామికుల సంఘం అదీ ఇదీ అని పేల్తున్నావుట? పైగా ఇక్కడి విషయాలన్నీ ఓనర్‌కి చెప్తానని బెదిరిస్తున్నావుట... ఏమనుకుంటున్నావే?" పళ్ళు కొరుకుతూ మేనేజర్ ధనక్కని కసిరాడు.

"సార్! ఎంతైనా ఆడకూతుళ్ళం, బైటికి వెళ్ళాల్సినప్పుడల్లా ఒక మగాడితో చెప్పాలంటే సిగ్గుగా ఉంటుంది! ఎంతో అవసరమైతే తప్ప పాపం వీళ్ళు బైటికెళ్ళరు, సార్! కానీ ఈ మనిషి చాలా అసహ్యంగా మాట్లాడతాడు, సార్! వెళ్ళనివ్వడు! మీరే ఆలోచించండి... మీ ఇంట్లోనూ ఆడపిల్లలుండే ఉంటారు..." ధనక్క చాలా శాంతంగా వినయంగా చెప్పింది. మిగతా ఆడవాళ్ళందరూ ఆమెకి వత్తాసు పలికారు.

వెంటనే మేనేజర్ వెర్రెత్తిపోయాడు. "అవును మరి, మీరంతా ఒక జట్టుగా తయారవాలని చూస్తున్నారుగా? అందుకే కూడబలుక్కున్నట్టు ఒకటే మాట అంటారు," అన్నాడు.

నాగు మధ్యలో కల్పించుకుని, "కాదు సార్! ఆడపిల్లలం మట్టుకే ఈ మాట చెప్పటం లేదు. జరిగినదంతా ఇతను కూడా చూశాడు. అతనప్పుడక్కడే ఉన్నాడు. కావాలంటే అడగండి," అని ఆరుముగాన్ని చూపింది.

"ఏరా? మాస్టర్ ఏమంత అనరాని మాటలన్నాడురా?" మేనేజర్ ఆరుముగాన్ని అడిగాడు.

ఆరుముగం మాట్లాడకుండా బెల్లం కొట్టిన రాయిలా ఉండిపోయాడు.

నాగు గాభరా పడింది. ఆశ్చర్యపోయింది!

"నే చెప్తాను, సార్!" ధనక్క మళ్ళీ అందుకుంది. కానీ మేనేజర్ ఆమెని మాట్లాడనివ్వలేదు. అరవటం మొదలు పెట్టాడు. "ఏమిటే నువ్వు చెప్పేది? ఏదో పెద్ద లీడర్ననుకుంటున్నావు లాగుంది. ప్రతిదానికీ లెక్చర్లిస్తావు!" అంటూ చాచి ఆమెను ఒక్క లెంపకాయ కొట్టాడు. "అందరూ బైటికి పోండి! సమ్మె - గిమ్మె చేద్దామనుకునేరు, అంతకు ముందు మేమే కంపెనీ లాకౌట్ చేసేస్తాం, ఏమనుకున్నారో! కంపెనీ మూసేస్తే మాదేవి మీ పొట్టలే కానీ, మావి కావు, గుర్తుంచుకోండి!" అని మేనేజర్ తన కుర్చీ మీద వెనక్కి వాలి, కూర్చున్నాడు. ఆ కుర్చీ సింహాసనంలాగ తానేదో పెద్ద మహారాజులాగ పోజు పెట్టాడు. ఆ చల్లటి ఏ.సీ. గదిలో కూడా నాగుకి ముచ్చెమటలు పోశాయి. గుండెలు మండిపోయాయి. ఆమెకి ఊపిరాడలేదు.

❋ ❋ ❋

రోజూలాగే పని ముగించుకుని నాగు బైటికొచ్చేసరికి ఆరుముగం ఆమె కోసం ఎదురుచూస్తూ నిలబడి ఉన్నాడు. అతన్ని చూడగానే నాగుకి ఒళ్ళంతా కారం రాచుకున్నట్టయింది. "ఛీ! నువ్వూ ఒక మగాడివేనా? న్యాయం మాట్లాడిన ధనక్క మీద మేనేజర్ చెయ్యి చేసుకున్నాడు, నువ్వు చూసీ చూడనట్టు ఊరుకుంటావా? ఆ చేతిని రెండుముక్కలుగా విరిచి పారేసుండాల్సింది కదూ? పళ్ళికిలిస్తూ మాటిమాటికీ 'అక్కా! అక్కా' అంటూ వెనకాలే తిరిగేవాడివే? కానీ తను మనందరి తరఫునా మాట్లాడటం వల్ల ఆ మేనేజర్ గాడి చేతిలో చిక్కుకున్నప్పుడు మాత్రం పరాయిదైపోయిందా?" నాగూ కోపంతో ఎరుపెక్కిన ముఖంతో చీవాట్లు పెట్టి, అక్కణ్ణించి కదిలింది.

"ఏమిటి నాగూ? ఎంతసేపట్నించీ నేనిక్కడ నీకోసం నిలబడివున్నాను, అలా మొహం తిప్పుకుని వెళ్ళిపోతావేం? సాయంత్రం మనిద్దరం వెళ్ళి చీర కొందామనుకున్నాం, గుర్తు లేదూ?"

నాగు వెళ్ళిపోతున్నదల్లా ఠక్కున ఆగింది.

ఆమె కళ్ళనిండా నిప్పులు. కళ్ళు ఎర్రబడి ఉన్నాయి.

"నోరు ముయ్యి! పెద్ద మొగాడు బైల్దేరాడు! చీర కొనిస్తాట్ట, చీర! చీర కట్టుకోనా? ఎందుకు? చీర కట్టేది మానం కాపాడుకోటానికేగా? అసలు మానం - మర్యాద అంటే ఏమిటో నీకు తెలుసా? ఒక ఆడ మనిషిని ఒక మొగాడు చెంపదెబ్బ కొడితే దేభ్యం మొహం వేసుకుని చూస్తూ నిలబడ్డావే! నీకు సిగ్గూ - లజ్జా లేవూ? దాన్ని చూసి నువ్వు సిగ్గుతో చచ్చిపోయుండాల్సింది కాదూ? నువ్వు నాకు చీర కొంటావా? నువ్విచ్చే చీర నా మానాన్ని కాపాడదులే గాని, ఫో ఇక్కణ్ణించి! వెళ్ళి చీర కొనుక్కుని దాన్ని నువ్వే కట్టుకో, పో!"

నాగు ఆరుముగాన్ని చీదరించుకుంటూ గబగబా, పెద్ద పెద్ద అడుగులు వేస్తూ అక్కణ్ణించి వెళ్ళిపోయింది. ❋

